రాగులు పిసిరే సమయంలో ఈ క్రింది పాట పాడతారు అట

ముత్యాలు తెచ్చుండా ఎయ్యి గౌరమ్మా
ముత్యాలు గాదమ్మా ముగ్గజొన్నల్లో
పగడాలు తెచ్చుండా ఎయ్యి గౌరమ్మా
పగడాలు గాదమ్మ పాతరాగుల్లో
చాటడూ రాగులాయా చాల పనులాయా
చెయ్యిడే గౌరమ్మా ఆడివచ్చేనూ
గంపడూ రాగులాయా గౌరి పనులాయా
కూర్చోయ గౌరమ్మా కుర్చీలపైనో
మా రాగులయిపాయా మేము పోతామూ
అయిపోయ నీ గిరి మింద ఆడిరావమ్మా
రేపురావమ్మ గౌరమ్మ నీవూ
రేపు మా ఇంట్లో మల్లెలా పూజా
మాపురావమ్మ గౌరమ్మా నీవు
మాపటికి మా ఇంట్లో మల్లెలా పూజా
మల్లె పూవస్త్రాలు ఒల్లాటలేస్తా
అలికిన్ని ఇల్లిస్తా ఆకుదోటిస్తా
పూసిన్ని ఇల్లిస్తా పూలతోటిస్తా
అయిపోయ గౌరమ్మా అయిపోయనమ్మా
అయిపోయ నీ గిరి మింద ఆడిరావమ్మా

Keywords: rAyalaseema jAnapada pATalu, rAyalasIma visurrAti pATalu, rAyalaseema jAnapada sAhityam



PDF created with pdfFactory trial version www.pdffactory.com